PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 27 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- సోమవారం 27 జనవరి 2025

కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా




సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు హాలిడే ప్రకటించండి




# ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ

● నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి: మంత్రి సీతక్క





**ములుగు జిల్లా, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల రాఘవపట్నంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు ఆదివారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలందరు కలిసి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని అన్నారు భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లు గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని తెలిపారు అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్ కుమార్ తహసిల్దార్ సృజన ఎంపిడిఓ జవహర్ రెడ్డి స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్థులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల యందు 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కమిషనర్ కే సుష్మా మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు కీర్తించే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 వసంతములు పూర్తి కాబడినవి. గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తుచేస్తు ప్రతి పౌరుడు సామరస్యంతో జీవనానికి మన రాజ్యాంగం పునాది వేసింది. ప్రతి పౌరుడు మన రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం వంటి ఆదర్శాలను భావితరాలకు చాటి చెప్పేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు మడికొండ సంపత్, ఒంటేరు చిన్న సారయ్య, పోరండ్ల సంతోష్, దామెర మొగిలి, నల్లేల్ల జ్యోతి అనిల్, బెజ్జంకి పూర్ణ చారి, పసుల లావణ్య, రమేష్ బండిరాణి సదానందం, శనిగరం రజిని నవీన్, మార్కా ఉమాదేవి రఘుపతి, చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ హరి ప్రసాద్, ఆర్.పి జయంత్ లాల్, కో- ఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, ముఫీన ఫాతిమా అహ్మద్, ఎండి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ అధ్యకులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగ పాణి, PACS చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజభద్రయ్య, శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మరియు మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

**అమరధామం యందు కార్యాలయం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేచే పతాకావిష్కరణ కార్యక్రమం...** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అమరధామం యందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో గనంతంత్ర వేడుకలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని పతాకావిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సుధీనంను పురస్కరించుకొని ప్రజాస్వామ్య భారతావని ప్రపంచ దేశాలను దిశా నిర్దేశాన్ని అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగినది.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

● భారతదేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... ● అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటలోనే బిజెపి నడుస్తుంది..

● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి26(పీసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. .భారత రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల వేడుకలను బిజెపి సంవిధాన్ గౌరవ్ అభియాన్ పేరిట నిర్వహిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించి, రాజ్యాంగ విలువలు, సూత్రాలు, పీఠిక గురించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లావ్యాప్తంగా చేపట్టింది. ఈ సందర్భంగా కరీంనగర్లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు.రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తి ని కొనసాగించేందుకు ప్రతీ ఒక్కరం ప్రతినబునాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పరాయి పాలనలో మగ్గిన భారత దేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు, దేశం లోని ప్రతి గడపకూ చేర్చేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం చేస్తుందన్నారు.సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళలకు సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ సాధన కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తుందన్నారు.కులం ,మతం, ప్రాంతం, జెండర్ సహా ఎటువంటి వివక్ష లేకుండ మనుషులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తూ సమాన హక్కులను పొందే విధంగా బిజెపి పాలన కొనసాగిస్తుందన్నారు. ఇట్టి గణతంత్ర వేడుకల్లో మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , కొరటాల శివరామయ్య , కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమ, రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, సాయిని మల్లేశం, పుప్పాల రఘు, దండు కొమరయ్య, వైద రామానుజ%శీ%, బండరమణారెడ్డి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, రాగి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్ , ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్, సంకటి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సంతోష్, కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల శక్తి స్థల్ (కాచం రాజ వీరయ్య సెంటర్) వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుడాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటగా ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు మరియు భారతదేశ పాలన యొక్క పవిత్ర గ్రంథాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ దార్శనిక కృషికి నేను హృదయపూర్వక నివాళులర్పిస్తున్నాను అని, భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన సమయమిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల కౌన్సిలర్ రాజ్ పురోహిత్ జయంతి లాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్,మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నాయకులు కుక్కల విజయ్ కుమార్, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్ రావు, మార్తా బిక్షపతి, మిడిదొడ్డి నరేష్, వేనిశెట్టి శారద, మారేడుగొండ భాస్కర చారి, దంచనాల సత్యనారాయణ, చందుపట్ల చిన్న జంగారెడ్డి, మెంతుల సురేష్,ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్ ఆర్పీ సంగీత, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, కృపేందర్ రెడ్డి, తాడిచెట్టి రజనీకాంత్, ముత్యాల దేవేందర్, తడక పూర్ణచందర్, దామర సతీష్, సంగా నరేష్, వేముల అశోక్, పైండ్ల రంజిత్, మరియు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలోజాతీయ జెండా ఆవిష్కరించిన చిందం నరసయ్య

● చత్రపతి శివాజీ విగ్రహా స్థాపన కోసం భూమి పూజ...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సారథ్యంలో దేశానికి గొప్పనైన రాజ్యాంగం అందిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని, జెండా



ప్రాంగణం వద్ద దేశం కోసం వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భావితరాలకు కాలనీలోని జెండా ప్రాంగణం స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఫ్రీడమ్ ఫైటర్స్, మహనీయుల చిత్రాలు, విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ,సుధాకర్ రెడ్డి , ముత్యాల శంకర్ శర్మ , మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుం జయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి , శోభ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా మందిర్‌లో సౌర విద్యుత్ శక్తిని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమారెడ్డి














● క్రెడాయి- వరంగల్ వారి ఆర్థిక సహాయంతో..

**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా మందిర్ లో ఆదివారం క్రెడాయి -వరంగల్ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ శక్తి ని శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కట్టంగూరి సత్యనారాయణ రెడ్డి తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమా రెడ్డి, క్రెడాయి వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలిమా రెడ్డి మాట్లాడుతూ.. రామకృష్ణ సేవా సమితి లాంటి ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థకు సోలార్ ప్లాంట్ ను అందించడం పట్ల నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి క్రెడాయి సంస్థను అభినందించారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి వారు మరిన్ని ధార్మిక కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యంగా కాజీపేట హనుమకొండ వరంగల్ పట్టణాలలో ఉన్న విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వాన్ని నైతిక విలువలను అందించాలని కోరారు. దీనికిగాను తన వంతు సహాయ సహకారాలను ఈ సేవా సమితికి అందిస్తామని తెలిపారు. క్రెడాయి వరంగల్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ రామకృష్ణ సేవాసమితి లాంటి ధార్మిక సంస్థకు ఆర్థిక సహకారం అందించడం తమకు ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. భగవాన్ శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరం మందిరంలో 10 కిలో వాట్స్ సోలార్ ప్లాంటును అందజేసినందుకు క్రెడాయ్ వరంగల్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ వరంగల్ ప్రధాన కార్యదర్శి మనోహర్, మాజీ అధ్యక్షులు చందుపట్ల సత్యనారాయణ రెడ్డి, ప్రతినిధులు లెక్కల రజనీకాంత్ రెడ్డి, ఏ. నాగరాజు, ఎ, వెంకట మల్లా రెడ్డి, గాదె రాజేందర్ రెడ్డి, వరంగల్ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి చాడ సురేష్ రెడ్డి, కొండా నాగరాజు, కె.శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ కొండం వెంకట్ రెడ్డి, సేవా సమితి ప్రతినిధులు జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస స్వామి, కెవి రావు, మూల తిరుపతి రెడ్డి, ధర్మకర్తలు జి. మధుసూదన్ రెడ్డి, ఎన్.వెంకట్రాం నర్సయ్య, చెంచారపు మధుసూదన్ రెడ్డి, సభ్యులు కేశవ రెడ్డి, కె.ప్రభాకర్ రాజు, కె.సూర్య, ఎం.నవీన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సరోజనమ్మ, గోరంటల స్వరూప, చిదర అంజనీ దేవి, లక్ష్మి రావు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిలుక్కోయలపాడు ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు పేరయ్య





**మహబూబాబాద్, జనవరి 26 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సిరోల్ మండలం చిలుక్కోయాలపాడు గ్రామ ప్రాథమిక పరిషత్ పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రాథమిక పరిష త్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగం అందించిన హక్కులను ప్రతీ పౌరునికి దక్కేలా రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలు కావాలి రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు పాలకులు మరింత కృషి చేయాలిస్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యకలాపాలు, క్రీడా కార్యకలాపాలను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. విమల, జే. ఆదిలక్ష్మి, ఎం.పూర్ణమ్మ, సిహెచ్. నరేందర్, ఎస్కే. మహబూబ్, ఏ. రాజు, గ్రామ ఏఏపిఎస్ చైర్ పర్సన్ జోగి పద్మ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగటి విజయ- భద్రయ్య, గ్రామ మాజీ సర్పంచ్ నాగటి- ఉపేంద్ర ఉప్పలయ్య, సీరియల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ మాజీ వార్డు మెంబర్లు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం శనివారంతో ముగియగా.., ఆదివారం రోజున హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను,కో-అప్షన్లను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు మీపై నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా,పారదర్శకంగా ఐదేళ్లు సేవలందించిన కౌన్సిలర్లను అభినందించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. పరకాల పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను,మోసాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని,మరోసారి పరకాల మున్సిపాల్టీపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమాలో వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో-ఆప్షన్లు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు





**ఖమ్మం, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోక ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ .... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యత బద్ధంగా అమలు జరుగుతుందని, అటువంటి మహనీయులు మరెందరు వారు చేసిన త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛ జీవులుగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సుందరంగా రూపుదిద్దుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తన సొంత ఖర్చులతో రంగులు వేయడం అభినందనీయమని అన్నారు. హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, రోజా, మోదుగు శ్రీధర్,రవి తిరుపతిరావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

● శుభాకాంక్షలు తెలిపిన గన్నేరువరం ఎమ్మార్పీఎస్ నాయకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 26(పీసీడబ్ల్యూ న్యూస్):** మందకృష్ణ సుదీర్ఘ పోరాట భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అన్ని కులాల వారికి న్యాయమైన పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ.. ఏక్కడ అన్యాయం జరిగితే. న్యాయమేనా పోరాటం చేసి న్యాయం జరిగేటట్టు చేసిన మహా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ.. ఆరోగ్య శ్రీ అన్ని కులాలకు,, రేషన్ బియ్యం పెంచడం కొరకు, వృద్ధుల వితంతువులకు వితంతువులకు పెన్షన్ పెంచడం కొరకు. వికలాంగుల కొరకు న్యాయమైన పోరాటం చేసి ప్రభుత్వల ద్వారా వర్తింపజేసిన మహా వ్యక్తి మందకృష్ణ మాదిగ.. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో భాగంగా మాదిగ మాదిగ ఉపకులాలకు విద్యా పరంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా.. వెనుకబడిన కులాలకు పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధనకోసం పోరాటం చేస్తున్న మహా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ. సమాజం కొరకు పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు గన్నేరువరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేపాక బాబు,టౌన్ అధ్యక్షులు రామంచ సంపత్,సంయుక్త కార్యదర్శి వేధిర రాజకుమార్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్,మాతంగి అనిల్, కవ్వంపెల్లి మునేందర్, కవ్వంపెల్లి రాజయ్య, మాజీ సర్పంచ్,బామండ్ల శంకర్, బామండ్ల కొమురయ్య,దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావు పేట మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము గోవిందరావుపేట నందు గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని గౌరవ ఎంపీడీవో శ్రీ జి జవహర్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమము నిర్వహించనైనది అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు మరియు చాక్లెట్స్ ఇవ్వనైనది మరియు హాజరైన ప్రముఖులకు సిబ్బందికి తీపి మిఠాయి పంపిణీ చేయనైనది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిఓ శరత్ బాబు వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు ఏపీ ఓ ప్రసూన మరియు కార్యాలయ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిలుక్కోయాలపాడులో ఘనంగా గణతంత్ర వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన గ్రామ కార్యదర్శి యాకుబ్ పాషా



**మహబూబాబాద్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం చిలుక్కోయిలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను గ్రామ కార్యదర్శి మహమూద్ యాకుబ్ పాషా ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు హాలిడే ప్రకటించండి

- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బంజారా సేవాలాల్ సంఘ నాయకుల విజప్తి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించి ప్రతి ఏటా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు ఈరోజు కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు.దేశంలో ఉన్నటువంటి 15 కోట్ల పై చిలుక జనాభా కలిగిన బంజారాలకు సేవాలాల్ మహారాజ్ ఆరాధ్యదైవమన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామన్నారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్రాల దృష్టికి తీసుకెళ్లి హాలిడే ప్రకటించేలా చేయాలని కోరారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతానని ఈ సందర్భంగా బండి సంజయ్ తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్ సింగ్ నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాష్ట్ర నాయకులు రాజు నాయక్, శభాష్ జాదవ్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్, శ్రీనివాస్ చౌహాన్ తదితరులు ఉన్నారు.



# ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రాష్ట్రంలో 4 సంక్షేమ పథకాల ద్వారా 1కోటి మంది లబ్ధి






**హనుమకొండ, జనవరి 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత దేశ ప్రజలందరి హక్కులను రక్షించే విధంగా ప్రపంచమలోనే అతిపెద్ద, గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 76వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తూ దేశ సమగ్రతను కాపాడటానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోడ్పడుతోందని అన్నారు. దేశ ప్రజలందరి ఆకాంక్షలను, హక్కులను రాజ్యాంగం ప్రతింభిస్తుందని, అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం దేశ పౌరులుగా ప్రతీ ఒక్కరిపై ఉందని సూచించారు. అనేక సవాళ్లను ఎదుర్కొని నిలబడిన రాజ్యాంగంపై దేశ ప్రజలకు ఎనలేని గౌరవం ఉందని అన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు, పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగాన్ని కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. సెక్యులరిజం పేరుతో రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రయత్నం, ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే విధంగా కులాల పేరుతో, మతాల పేరుతో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని, కావున రాజ్యాంగాన్ని మనందరం కాపాడుకుందామని పిలుపునిచ్చారు.**పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు అభినందనలు,...** సామాజిక ఉద్యమకారుడు, గత 30 ఏళ్లుగా షెడ్యూల్ కులాల వర్గీకరణకు ఎమ్మార్పిఎస్ ను స్థాపించి షెడ్యూల్ కూలాల అభివృద్ధికి పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ గారికి పద్మ శ్రీ పురస్కారం రావడం మాదిగలకు, మాదిగ ఉప కులాలకు దక్కిన గౌరవం అని అన్నారు. ఈసందర్భంగా మంద కృష్ణ మాదిగ గారికి అభినందనలు తెలిపారు. **షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలి...** దేశంలో షెడ్యూల్ కూలాల రిజర్వేషన్లను 15శాతం నుండి 18శాతనికి పంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన ప్రకారం షెడ్యూల్ కూలాల జనాభా 18శాతం నుండి 19శాతం వరకు పెరిగిందని వెల్లడించారు. పెరిగిన షెడ్యూల్ కులాల జనాభా ఆధారంగా షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు పెంచాలని అలాగే రాజ్యాంగ స్ఫూర్తికి, సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి షెడ్యూల్ కూలాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.**రాష్ట్రంలో ఒకేసారి నాలుగు సంక్షేమ పథకాల అమలు...** తెలంగాణ రాష్ట్రంలో ఒకేసారి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల ద్వారా 1కోటి మంది లబ్ధిపొందనున్నారని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఒకేసారి 4సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ఆదివారం 4 సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించనున్నట్లు వివరించారు. మండలానికి ఒక గ్రామం చొప్పున అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించనున్నట్లు తెలిపారు.**తెలంగాణ బండి సంజయ్ అయ్యా జాగీర్ కాదు!...** రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే నిధులు ఇవ్వమని అంటున్న బండి సంజయ్ తెలంగాణ నీ అయ్యా జాగీర్ కాదని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో ప్రెస్ మీట్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడనీ విమర్శించారు. కిషన్ రెడ్డి కి తెలంగాణపై నిజంగా ప్రేమ ఉంటే పదివేల కోట్లు పెట్టుబడులు తీసుకురావాలని సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పైనుంచి ఏమీ ఊడిపడలేదని అన్ని రాష్ట్రాలు కలిస్తేనే కేంద్ర ప్రభుత్వమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం మీ దయాదాక్షిన్యాల మీద ఏమీ ఆధారపడలేదని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే పన్నులు రాష్ట్రానికి ఇస్తే చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఆర్టీసీ డిపోలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత



**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఆర్టీసీ డిపోలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా ప్రత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. బారత రాజ్యంగ నియమ నిబంధనలను అందరు పాటిం చాలని, ప్రతి ఉద్యోగి డిపో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రయాణికులను మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ ,సూపర్ వైజర్స్, ఉద్యుగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ పతాకావిష్కరణ

**తొర్రూరు ప్రతినిధి, జనవరి 26(పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించారు.ఈ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని ప్రస్తావించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, గణతంత్ర వ్యవస్థ ద్వారా మన దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ, మన సాంస్కృతిక విలువలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించుకుని దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు.స్వాతంత్ర్యం మరియు ప్రజాస్వామ్య ప్రభావం భారత గణతంత్ర దినోత్సవం మనకు స్వతంత్ర భారత దేశపు గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని, దేశం అన్ని రంగాలలో విజయాలను సాధించిందని అన్నారు.వికాసం పట్ల దృష్టి పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేసి, దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. యువతలో దేశభక్తి భావం పెంపొందించడం అవసరమని వారు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు.



## కేశవరావు మెమోరియల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

- కేశవరావు మెమోరియల్ భవనాన్ని స్వాతంత్ర సమరయోధులకు కేటాయింపు




**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, హనుమకొండ బాలసముద్రంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉద్యమంలో పోరాడిన స్వతంత్ర సమరయోధుల సేవలకు సూచకంగా జమలాపురం కేశవరావు మెమోరియల్ భవనాన్ని కేటాయించగా.., ఆదివారం బస్వరాజు సారయ్య, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేసి దేశ ప్రజలకు స్వేచ్ఛను అందించారు. అలాంటి మహనీయుల సేవలను గుర్తించి, గౌరవించడం మన ప్రతిజ్ఞగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకొని కొనియాడారు. అంతేకాకుండా నేటి యువత చెడు అలవాట్లకు పోకుండా సరైన మార్గం ఎంచుకొని సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని రాబోయే రోజుల్లో నేటి యువతనే దేశాన్ని కి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేరాల రాజు, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, ఉపాధ్యక్షులు మేడిపెల్లి మొగిలి, కోశాధికారి నీలిగోండ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల రఘుపతి,గౌరవ అధ్యక్షులు మేడిపెల్లి సారయ్య, ముఖ్య సలహాదారులు మురహరి సాంబయ్య, మురాహరి సదయ్య,నీలిగొండ సంతోష్, నీలిగొండ సధాకర్, మురాహరి కుమార్, యూత్ నాయకులు ముత్యాల రాజు, మేడిపెల్లి శివ కోటి, మేడిపెల్లి శ్రావణ్ కుమార్, మరియు తదితర నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.






జయశంకర్ జిల్లా మం.రేగొండ గ్రా. తిరుమలగిరిలో అంబేద్కర్ యుతు 76వ గణతంత్ర దినోత్సవలు ఉత్సవాలుగ జరపడం జరిగింది మల్యాల కిరణ్ అధక్షులు, ఉపాద్యాక్షులు మల్యాల సునిల్ అద్వర్యంలో జెండ ఆవిష్కరణ చేయడం జరిగింది.

– జయశంకర్ జిల్లా,జనవరి 26 (పీసీడబ్ల్యూ న్యూస్):

## టేకుమట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జెండావిష్కరణ



**టేకుమట్ల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు బొంగోని నరేష్ గౌడ్ ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్, బొంగోని తిరుపతి, ఉపాధ్యక్షులు, అంబుల కుమార్, ఆకునూరి సతీష్, కన్నూరి రమేష్, సుంకర పల్లి దేవేందర్, దొడ్డ వినయ్, కూకట్ల దేవేందర్, కొయ్యడ సురేందర్, పోశాలనరేష్, మెరుగు దేవేందర్ పాల్గొన్నారు

## మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం..



**టేకుమట్ల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ ప్రకటించిన సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ కోసం మరియు పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ, మరియు ఆసరా పెన్షన్ పెంపు కోసం పోరాటం చేసినందుకు సామాజిక సేవా రంగంలో పద్మ శ్రీ ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పారానంది బిక్షపతి మాదిగ,మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్,మచ్చ సారయ్య మాదిగ, మచ్చ సరోత్తం మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయాలి

### 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్

**హసన్‌పర్తి, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలో ఔటర్ రింగు రోడ్డు మరియు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వ్యాపారాలు, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు కలిగివున్న ఈ 66 వ డివిజన్ నందు రవాణా అత్యధికంగా ఉండి సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ లేక ప్రమాదాలు జరుగుతున్నందున లైటింగ్స్ మరియు డివైడర్స్ ఏర్పాటు చేయాలని 66 వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.



## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**కరీంనగర్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 76 వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరవీరులను , దేశ రక్షణలో వీరోచితంగా పోరాడి అమరులైన జవాన్లకు నివాళు లర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వారితో నగర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**గంగాధర, జనవరి 26( పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కాచిరెడ్డిపల్లిలో పెద్ది భవ్య గారి స్మారకార్థం పెద్ది సందీప్ కుమార్ కాచిరెడ్డిపల్లి గ్రామంలోని విద్యార్థి విద్యర్థినిలకు బుక్స్ మరియు పేనులు, పెనిసిలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మిత్రులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**గంగాధర, జనవరి 26(పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో 76వ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని గంగాధర మండల ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అధ్యక్షులు నలుమాచు హరికిషన్ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రేగురి కరుణాకర్ , పడకంటి సంతోష్,బొడ్ల ప్రవీణ్, బొల్లం అనిల్, చిలివేణి మనోహర్, చిలువేని సతీష్, బొడ్ల లక్ష్మీకాంతం, బిక్కు మల్ల నాగరాజు, నార్ల రాము, కొత్త మహేష్, దొంతుల వేణుగోపాల్, జిల్లా హరికిషన్, గుండా సందీప్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**గంగాధర, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండల్ మున్నూరు కాపు సంఘము శాఖ ఆధ్వర్యంలో సంఘము అధ్యక్షులు కోల అనిల్ కుమార్ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోల అనిల్ కుమార్, సంఘం పెద్దలు సత్తు కనకయ్య, ఉపాధ్యక్షులు మంత్రి మహేందర్, గౌరవ అధ్యక్షులు చిరుత కిషన్, సంఘం కార్యదర్శి బూరుగు ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి కోల తిరుపతి, వోడ్నాల గోపాల్ , కిషన్, అంజయ్య, సంఘం యువ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని తీగలగుట్టపల్లిలో గల తెలంగాణ భవన్ లో అదే విధంగా కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు, 2025లో భారతదేశం తన 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుందని, జెండా వందనం చేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మాజీ సుడా చైర్మన్– జి.వి.రామకృష్ణరావు, ఎమ్మెల్సీ నారదాస్ లక్ష్మణ్ రావు, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్, డిప్యూటీ మేయర్ చల్లా హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● అర్హుల అందరికీ సంక్షేమ పథకాలు అందాలి అందరూ సహకరించాలి ● తహసిల్దార్ రాంపల్లి శేఖర్



**వెల్గటూర్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వెల్గటూర్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు తహసిల్దార్ కార్యాలయములో 76వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ ఆదివారం చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవము అందరి పండగ కులమత బేధాలు లేకుండా చిన్న, పెద్ద అనే భావన లేకుండా జరుపుకుంటాం, సంక్షేమ పథకాలు అర్హులకు అందరికి అందే విధంగా అధికారులు నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులచే నృత్య, వేషాధారణ అంబేద్కర్ కూడలి వద్ద ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మండల పరిషత్ కార్యాలయములు ఎం.పీ.వో జక్కుల శ్రీనివాస్, విద్యా వనరుల కేంద్రములు ఎం.ఈ.ఓ బోనగిరి ప్రభాకర్,మండల సమైక్య కార్యాలయములో ఏ.పీఎం. చంద్రకళ, రక్షక బలాధికారి కార్యాలయములో ఎస్.ఐ ఉమాసాగర్, సహకార సంఘం కార్యాలయములో పూర్ణచందర్, ట్రాన్స్కో కార్యాలయములో ఏ.ఈ శ్రీనివాస్, పశు వైద్యాధికారి డాక్టర్. పి.శ్రీ ప్రియ, అంబేద్కర్ కూడలి వద్ద మాదిగ మహా దండు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేణిగుంట నరసయ్య, కుమ్మర్పల్లి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, మండలములోని అంగన్వాడి కేంద్రాలలో ఉపాధ్యాయులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ సెక్రెటరీ జెండాను ఆవిష్కరించారు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కూడలి వద్ద ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ముఖ్య అతిథులుగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, గొల్ల తిరుపతి, పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**వెల్గటూర్, జనవరి 26 (పిసిడబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు, సామాజికవేత్త మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఎండపల్లి మండల స్థానిక వివేకానంద కూడలి వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎం.ఆర్.పి.ఎస్ మండల శాఖ అధ్యక్షులు చిన్న కుమార్, ఎం.ఎస్పీ. మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ చల్ పూరి మహేష్, వివిధ దళిత సంఘాల నాయకులు చుంచు మల్లేశం, మంతెన లక్ష్మణ్, చొప్పదండి బుచ్చిలింగం, దీకొండ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూకినపల్లి సతీష్, అందాల ప్రధాన కార్యదర్శి వర్గాపురం అశోక్ నాయకులు మేకల సంతోష్ లతో కలిసి ఆదివారం పాలాభిషేకం చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేల్పూరు మహేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుగానె కాకుండా సామాజికవేత్తగా అరోగ్య శ్రీ పథకానికి బీజం వేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు. చెన్న కుమార్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకుడిగా వికలాంగులకు వితంతువులకు పెన్షన్ల సాధనలో కీలకపాత్ర పోషించిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ గౌరవం దక్కడం పై హర్షం వ్యక్తం చేశారు.వివిధ దళిత కుల సంఘల సీనియర్ నాయకులు చుంచు మల్లేశం, మంతెన లక్ష్మణ్,చొప్పదండి బుచ్చిలింగం, దికొండ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్ నాయకులు మేకల సంతోష్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గుల్లకోట ఓరుగంటి నాగేష్, చర్లపల్లి చుంచు అనిల్ కుమార్, పడకల్ వడ్కాపురం రవి, కొత్తపేట చొప్పదండి సతీష్, అంబారిపేట ఆరెల్లి అనిల్, ముంజంపల్లి చొప్పదండి భూమయ్య, మారేడుపల్లి తిరుమల మొండయ్య,పాత గూడూర్ బోయిని భూమేష్, ఉపాధ్యక్షులు గొడిసెల పేట అరికెళ్ల శంకరయ్య, ఎం.ఆర్ పి. ఎస్. నాయకులు దావుల నారాయణ. మంతెన రాజు,రాజేష్, నవీన్, వంశీ, వినయ్, సాయి, సాగర్, వంశీ, మహేష్, ముకేశ్, మధు, రాజేశం,నగేష్, తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి తెలంగాణ కేంద్ర మంత్రులకు మరియు బి.జె.పి పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతుల ప్రధానం చేసిన జిల్లా జడ్జి బి. ప్రతిమ..



**కరీంనగర్ టౌన్, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్ కవాతులు స్వీకరింరించిన జిల్లా జడ్జి, మహాత్మా గాంధీ, డా. బి ఆర్ అంబేద్కర్ ల ఫోటోలకు పూల మాల వేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి , జిల్లా అదనపు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు జిల్లా జడ్జి, అదనపు జిల్లా జడ్జిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## పెన్షనరీల హక్కుల ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలి







**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పెన్షనర్ల హక్కుల ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని ఎస్ జి పి ఏ టి సంఘం రాష్ట్ర నేతలు అన్నారు. హన్మకొండలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం మహిళా పెన్షనర్ల సమావేశం SGPAT రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సంఘ ముఖ్య సలహాదారు ఇ నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పెన్షనర్లు “మహిళా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. మహిళా పెన్షనర్లు సంఘటితం కావటానికి ఒక వేదిక వుండాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ.. “మహిళా పెన్షనర్ల కొరకు రాష్ట్ర స్థాయిలో ఇటీవలనే ఒక సంఘం ఏర్పడిందని, ఆ సంఘం అఖిల భారత రాష్ట్ర పెన్షనర్స్ ఫెడరేషన్ అనుబంధంగా వున్నదని, మన ఉమ్మడి (పూర్వ) వరంగల్ జిల్లాలో కూడా ఆ సంఘాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఇ నరసింహారెడ్డి, జి వీరాస్వామి లు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో మహిళా పెన్షనర్లు ఒక సంఘటిత శక్తిగా సంఘం గా ఏర్పడి , పెన్షనర్ల సమస్యల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. మహిళా పెన్షనర్లను కలిసి, ఈ సంఘం లోకి ఆహ్వానించాలని, తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు, యన్ సదానందం గారలతో పాటు మహిళా పెన్షనర్లు బి. రమా దేవి,యన్ సుభాషిణి,డి జ్యోతిరమని, టి రమా దేవి, టి సరస్వతి, ఎం రాజకొమురమ్మ, పి సుమ,పి శ్రీవాణి,బి సరోజ, పి వాణి దేవి,యల్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం “తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఫోరం” ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. చైర్ పర్సన్: డి జ్యోతిరమనికో – చైర్ పర్సన్: పి సుమ కన్వీనర్: యన్ సుభాషిణికో – కన్వీనర్: టి రమా దేవి, టి సరస్వతి, ఎల్ విజయలక్ష్మి ఎం రాజ కొమరమ్మ**తీర్మానాలు:** 1. హెల్త్ కార్డుల పై కార్పొరేట్ హాస్పిటల్స్ లో నాణ్యమైన వైద్యం అందించాలి. 2.బకాయి పడిన కరువు భత్యం వాయిదాలు విడుదల చేయాలి 3 పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని, జూలై 2023 నుండి అమలు చేయాలి. 4 పదవీ విరమణ చెందిన పెన్షనర్ల కు ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలి. 5. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇన్క్రిమెంట్లు మంజూరు చేసి, పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని తీర్మానం చేశారు.

## ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు





**బయ్యారం,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో బయ్యారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయుడు నాయిని ఇంద్రా రెడ్డి జెండా ఆవిష్కరించారు. మండలంలో గణతంత్ర వేడుకలు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. రెవిన్యూ, మండల అభివృద్ధి, పోలీస్, అటవీ,సొసైటీ, గ్రామపంచాయతీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ఏకలవ్య, కేజీ విబి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్లో 76వ,గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయ,సూపరిండెంట్ దైవాధీనం, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బయ్యారం ఫారెస్ట్ రేంజర్ సువర్చల,సిఐ రవికుమార్, వ్యవసాయ అధికారి రాంజీ,హాస్టల్ వార్డెన్ లు రాజ్యలక్ష్మి,శ్రీధర్,అలీ,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,జిల్లా వర్కింగ్ జర్నలిస్టు కమిటీ సభ్యులు,కపిల్, జిలాని, సతీష్ ,వినయ్,ప్రకాష్,సతీష్, సందీప్,వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

**• గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పథకాలు ప్రారంభం • ప్రజాపాలనపై బిఆర్ఎస్ బిజెపి నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దు • బహదూర్ ఖాన్ పెట్ గ్రామంలో నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణతంత్ర దినోత్సవము సందర్భంగా జనవరి 26న ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథకం అందేలా కార్యాచరణ ఉండాలని రూపొందించామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూటికి నూరు శాతం అమలు కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీని బహదూర్ ఖాన్ పేట గ్రామంలో లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ధృవపత్రాలను నరేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో 2014 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పేద ప్రజల సౌకర్యార్థం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ లు అందించలేదని, రైతుబంధు కాస్త భూస్వాముల బంధుగా మారిందని ఆరోపించారు. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశం రాష్ట్ర ప్రజలందరికీ శుభసూచకం అన్నారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. లబ్ధిదారు ఇల్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరెడ్డి, ఎంపి ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఆర్ ఓ రాజు,ప్రత్యేక అధికారి వినయ్ సాయి,ఎంఏఓ సత్యం, ఏపిఓ శోభరాణి , పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,మండల్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం బాపు రెడ్డి, జగ్గరి కన్కయ్య, మండల్ కార్యదర్శి కక్షపాక మురళి, గ్రామ అధ్యక్షుడు బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర తిరుపతి, దికొండ శంకర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**పెద్దపల్లి, జనవరి 26 (పిసీడబ్ల్యూన్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో గల సన్‌షైన్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సయ్యద్ నసీర్ మరియు ఆరెల్లి సుజాత రమేష హాజరయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు దేశభక్తి గురించి సందేశం అందించారు. గణతంత్ర దినోత్సవం అనేది మన రాజ్యాంగానికి గల గౌరవానికి సంకేతం. మన సమాజాన్ని ముందుకు నడిపించే నైతిక విలువలను యువతలో పెంపొందించాలి" అని తెలిపారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వక్తలు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగానికి గల గౌరవాన్ని ఎత్తి చూపారు.భారతీయులందరూ కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని కోరుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఆట పోటీలలో గెలుపు పొందిన విద్యార్థులను బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో దేశసేవ భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో నిహారిక ,నరేష్ మమత, అంజుం, జెస్సి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రాజారాంపల్లిలో ప్రజా పాలన నాలుగు గ్యారంటీ మంజూరు పత్రాల పంపిణీ



**వెల్గటూర్, జనవరి 26 (పి.సి.డబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎండపేల్లి మండలం రాజారంపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాలుగు పథకాలను జిల్లా ఆర్డిఓ సూధన్ మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు 62 మంది రేషన్ కార్డులు, 212 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 572 మందికి 38 లక్షల 58 వేల రూపాయల రైతు భరోసా, 46 మందికి 2 లక్షల76 వేల రూపాయల రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించిన మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉన్న బి.ఆర్. ఎస్ ప్రభుత్వ పాలకులు 10 సంవత్సరాలలో పేదవారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేయలేదని ఆయన అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను వర్తింపజేస్తామని,పశిగామ వద్ద ఒక అత్యాధునిక సదుపాయాలతో ఒక ట్రామా సెంటర్ను ఏర్పాటు చేసినందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జగిత్యాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాక ఆవిష్కరణ లో పాల్గొని,ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి,వివిధ ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్, కుమార్, పట్టణ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. జిల్లా అధికారులు, నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో నాలుగు పథకాల అమలు

**• పైలట్ ప్రాజెక్టుగా నామాలపాడు విలేజ్ • పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**బయ్యారం,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పేదల బతుకులు మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం నాడు ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాలలో బాగంగా మండలంలో పైలట్ గ్రామంగా నామాలపాడును అధికారులు ఎంపిక చేశారు. ఆదివారం నామాలపాడు పంచాయితీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా సుమారు 107 లబ్దిదారులను ఎంపిక చేసి ప్రారంభించారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల మంజూరు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన మహిళలకు మంజూరి పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్,తహశీల్దార్ బి.విజయ,ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ దైవాదీనం, ఏం.ఏ.ఓ రాంజీ,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ నాయక్,సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామి ఏపిఓ నరేష్,ఇతర ప్రభుత్వ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో దుమ్ము రేపి ఫైనల్‌కు చేరిన హుస్నేనిపుర క్రికెట్ జట్టు...






**కరీంనగర్ టౌన్, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** లక్ష్ ప్రీమియర్ లీగ్ 2025 అనేది కరీంనగర్‌లో జరిగే ఒక గ్రాండ్ క్రికెట్ టోర్నమెంట్, ఇది తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి అత్యుత్తమ యువ ప్రతిభను ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమం క్రీడా స్ఫూర్తి, నైపుణ్యం మరియు ఐక్యతకు నిజమైన వేడుక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాలురు కీర్తి కోసం ఉత్సాహభరితమైన పోటీలో పోటీ పడుతున్నారు. ప్రతి మ్యాచ్ నిర్వాహకులు, ఆటగాళ్ళు, కోచ్‌లు మరియు స్వచ్ఛంద సేవకుల అవిశ్రాంత కృషికి నిదర్శనం, ఈ టోర్నమెంట్‌ను చిరస్మరణీయ అనుభవంగా మార్చడానికి అందరూ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఫెయిర్ ప్లే, ప్రతిభ గుర్తింపు మరియు క్రికెట్ పట్ల ప్రేమను పెంపొందించడంపై దృష్టి సారించి, లక్ష్ ప్రీమియర్ లీగ్ అభిరుచి మరియు అంకితభావం ఏమి సాధించగలదో దానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ టోర్నమెంట్ లో అన్ని మ్యాచ్ లలో దుమ్ము రేపిన ఫైనల్ కు చేరిన హుస్సేనిపుర క్రికెట్ జట్టు అందరి అభిమానాన్ని పొందారు.

# నగరంలోనీ 2 డివిజన్లలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ జెండా ఆవిష్కరణ...



**కరీంనగర్ టౌన్,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరం లోని 54 వ డివిజన్ మరియూ 25 వ డివిజన్ లలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ జెండా ఎత్తి వందన సమర్పించడం జరిగింది, ముందుగా 54 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందుగా ఉదయం 8:45 గంటలకు జండా వేత్తడం 25 డివిజన్ లో 9గంటలకు జెండా ఎగురావేయడం అనంతరం చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు అయినా రోజు బాబ సాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలు మరువదు దేశంలో అందరు ఒకేలా ఉండాలని కులాలు మతాలకు ప్రధాన్యం ఇవ్వకుండా రాజ్యాంగం లో రూపొందించడం మనకు ఎంతో గర్వకారణం రాజ్యాంగం ప్రకారం పెద్ద పెద్ద పదవులు అంభవిస్తున్న దేశ ద్రోహులు మతాల మధ్య చిచ్చు పెట్టి హిందూ ముస్లిం అంటూ దేశాన్ని అతుల కూతుళం చేస్తు అంబేద్కర్ ని వారు రూపొందించిన రాజ్యాంగానికి వెతిరేకిస్తున్న నాయకులారా ఇకనైన మారండి అంబేద్కర్ విగ్రహం ముందుకి వెల్లి క్షమాపణ కోరండి అని అన్నారు, ఈ రెండు డివిజన్ లలో నాయకులు, మొహమ్మద్ పెద్దలు, అబ్దుల్ ఖదీర్, గౌస్ పాషా, ఆంజద్, అసిఫ్ షాను. ధికొండా శేఖర్, నేహాల్, అహ్మద్, ఎండీ చాంద్, అజీం, ఎండీ గౌస్, శ్రీను, రవి కుమార్, అక్బర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన , చూపరులను ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన

**జగిత్యాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.





# నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ

**వెల్గటూర్, జనవరి 26 (పి.సి.డబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామములో నాలుగు గ్యారంటీ అబ్ధిదారుల మంజూరి పత్రాలను మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, గోళ్ల తిరుపతి, మండల ప్రత్యేక అధికారి జై సింగ్, తహసిల్దార్ రాంపల్లి శేఖర్, ఆర్.ఐ రాజేశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు.73 మందికి రేషన్ కార్డులు, 36 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 372 రైతులకు రైతు భరోసా, 42 మందికి ఆత్మీయ భరోసా మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామగిరి నందయ్య, మాజీ ఎం.పీ.టీ.సీ రంగు తిరుపతి గౌడ్,గ్రామ ప్రజలు లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

# మోషన్ కాలేజీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**• భారత రాజ్యాంగాన్ని అమలు చేయడమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి • మోషన్ కాలేజీ చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ నయీమ్ నగర్, మోషన్ ఐఐటీ , నీట్ ఇన్స్టిట్యూట్ లో 76వ, రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచ దేశాలతో పోలిస్తే చాలా భిన్నమైన దేశం అని, భారతదేశంలో అనేక కులాలు, మతాలు, వర్ణ, వర్గ లింగ భేదాలకు అతీతంగా జీవిస్తారని, అలాంటి రాజ్యాంగం రాసిన డా. బి ఆర్.అంబేద్కర్ భారత ప్రజల ఆరాధ్య పురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా ఫ్యాకల్టీ అనూప్ కపూర్, సాయిల్ కత్యాల్, ప్రదీప్ పాఠక్, రామన్, సురేందర్, కాలేజీ స్టాఫ్ రాజు, సుమన్, రవీందర్, నాగరాజు, శ్రీకాంత్, శశి, శివ, అనిల్, అరుణ, శిల్ప, అర్చన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం

**- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆరేపల్లీ పవన్ మాదిగ**

**హసన్‌పర్తి, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్ పర్తి మండల కేంద్రం లో 76 వ ఘన తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని. సామాజిక న్యాయ సాధకులు. మానవీయ ఉద్యమాల సూర్యుడు మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు ఆరెపల్లి పవన్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, స్వీట్ పంపిణి చేశారు. అనంతరం టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమానికి 66 వ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, సామాజిక వేత్త శీలం యాదగిరి, మేకల రమేష్ మాదిగ, బిజెపి నాయకులు తాళ్ల రమేష్ మాదిగ, మేకల హరిశంకర్, బిఆర్ఎస్ నాయకులు ఆరేపల్లి శ్రావణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్ల సంపత్ మాదిగ, మేకల బోడ కిషోర్ మాదిగ, కన్నయ్య, ఆరేపల్లి స్వామి మాదిగ, బోడ సాంబయ్య మాదిగ, ఆరేపల్లి సారయ్య మాదిగ, మేకల కుమార్ మాదిగ, పాల్గొన్నారు.



# పేద ప్రజల కోసం, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

- రాష్ట్రంలో సంక్షేమ పథకాల జాతర
- రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు






**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల సంక్షేమం, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. క్యాతంపల్లి గ్రామాన్ని అదృష్టం వరించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుండి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించే గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు సంక్షేమ పథకాలను అందించడనున్నట్లు వెల్లడించారు. క్యాతంపల్లి గ్రామంలో 713 మంది రైతులకు రైతు భరోసా, 43 మంది భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 35 ఇందిరమ్మ ఇల్లు, 207 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు. మార్చి 31నాటికీ అర్హులైన ప్రతీ ఒక్కరికి ఈ నాలుగు సంక్షేమ పథకాలను అందించనున్నట్లు వెల్లడించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో సంక్షేమం పథకాలు అందజేసిన దాఖలాలు ఎక్కడా లేవని అన్నారు. క్యాతంపల్లి గ్రామం నాకు 30ఏళ్లుగా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు వారం రోజుల్లో మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండు పండుగలు ఒకేసారి వచ్చాయని అన్నారు. ప్రజల కోర్కెలు నెరవేర్చేదే ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 606మండలలో 606 గ్రామాలలో ఈ రోజు 4నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించుకుంటున్నామని వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ గ్రామాలలో పూర్తి స్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు ఒకేసారి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాలలో మార్చి 31లోగ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం మేరకే సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని, ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం, రైతుల ప్రభుత్వం, యువకుల ప్రభుత్వం, మహిళల ప్రభుత్వమని వెల్లడించారు. రాష్ట్రంలో ఒకే ఏడాదిలో 25లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, అలాగే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ. 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలు, 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. వ్యవసాయం సాగు చేసే రైతులకు రైతు భరోసా ద్వారా 12వేల రూపాయలు, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి 12 వేల రూపాయలు అందిస్తున్నట్లు వెల్లడించారు. గత 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. పేదవాడి కష్టం తెలుసుకొని దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల అమలు అనేది ఒకసారి ఇచ్చి వదిలేసేది కాదని నిరంతరం కొనసాగే కార్యక్రమం అని హామీ ఇచ్చారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏండ్ల కళను ముఖ్యమంత్రి రెడ్డి నెరవేర్చారని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పేరున్న వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి 6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్ పోర్టు, కాజీపేట జంక్షన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులు వెగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజా పాలనలోకి అడుగులు పెట్టాం అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి రూ. 750 కోట్లు మంజూరు తీసుకువచ్చారన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందజేస్తుందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు పట్టణ పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు

**తొరూర్ ప్రతినిధి ,జనవరి 26(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబా జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన 76వ గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**టేకుమట్ల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు సందర్భంగా స్వేరో రాఘవపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి గురుకుల ప్రవేశిక పరీక్ష రాస్తున్న విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకుమట్ల ఎస్సై సుధాకర్ సార్ మరియు పాఠశాల ప్రధానయుపాధ్యులు ప్రవీన్, స్వామి,వరంగల్ జిల్లా స్వేరో స్టూడెంట్ నాయకులు అంబాల చింటు అంబాల పవన్ కళ్యాణ్ స్టడీ మెటీరియల్స్ అందజేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధం కొమురయ్య , బండ రఘు,జోన్నల శంకర్, అంబాల కుమార్, కొమ్రజి కుమార్,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న కొండం రాజయ్య యాదవ్



**హసన్‌పర్తి, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ కమిషనర్ రేట్ లో కమ్యూనికెషన్ విభాగం లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్న కొండం రాజయ్య యాదవ్ కు అరుదైన గౌరవం దక్కింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గణతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘ నాయకులు అభినందించారు.

## చింతగట్టు హై స్కూల్ 1999-2000 ఎస్ఎస్‌సి భ్యాచ్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన పూర్వ విద్యార్థులు

**హసన్‌పర్తి, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సేసీ బ్యాచ్ 25 వ సంవత్సరాలు సుధీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకుని ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ వేడుక సందర్భంగా స్నేహానికి ఐక్యతకు, ఆత్మీయతకు గుర్తుగా నూతన క్యాలెండర్ ను గణతంత్ర దినోత్సవ రోజున చింతగట్టు హై స్కూల్ లో 1999-2000 పూర్వ విద్యార్థులు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆద్వర్యం లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు నద్దునూరి నాగరాజు, ముంజ రాజు, మోడెం సుమన్, మారేడుగొండ నాగార్జున, జనగాని అనిల్,ఇమ్మడి కుమార్, దోమల రాంస్వరూప్, దామెర కుమార్, నద్దునూరి సంపత్, బత్తుల నాగరాజు, జనగాని సురేష్, ప్రభాకర్, ప్రస్తుత విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## తొర్రూర్ మున్సిపాలిటీ ప్రగతి పథంలో నడిపిస్తా....

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విరెడ్డి
- తొర్రూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆత్మీయ వీడుకోలు సమావేశం




**తొర్రూరు ప్రతినిధి, జనవరి 26(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, మరియు కో అప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం వేడుక ఘనంగా నిర్వహించారు. సభ అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యా, కమిషనర్ శాంతి కుమార్ ,చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ మున్సిపల్ చైర్మన్ మరియు సభ్యులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు.తక్షణ బాధ్యతల నుంచి విరమించినా, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందరూ అందుబాటులో ఉండాలని, సమాజానికి తాము చేసిన సేవలు సదా గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,కాకిరాల హరిప్రసాద్. ఎన్ఆర్ఐ రాజేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు భూసాని రాము,తూణం రోజా, సంగీత రవి, పేర్ల యమునా, జంపా సునీత జై సింగ్, నరుకుటి గజానంద్, చేకిలేల అలివేలు. దొంగరి రేవతి శంకర్, బిజ్జాల మాధవి అనిల్. కో ఆప్షన్ సభ్యులు. గుండాల ఏకాంత నరసయ్య. కుర్ర కవితా శ్రీనివాస్. మహమ్మద్ జలీల్. జలకం శ్రీనివాస్. మేనేజర్ కట్టా స్వామి. ఆర్ఐ రాజయ్య. వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, పట్టణ ప్రజలు ,పెద్ద సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా వీడ్కోలు పలికారు.

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేత

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . టేకుమట్ల మండలంలో కేంద్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజా పాలనలోకి అడుగులు పెట్టాం అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. , అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందజేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మండలంలో రైతు భరోసా 751 మంది లబ్ధిదారులకు 62 లక్షలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 11 మంది లబ్ధిదారు లకు లక్ష 32000 చొప్పున, ఇందిరమ్మ ఇండ్లు 74 మంది లబ్ధిదారులకు, రేషన్ కార్డులు 70 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల స్పెషల్ అధికారి శైలజ, తాహసిల్దార్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ ఐ సంతోష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, శాస్త్రాల కిరణ్, టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, కత్తి సంపత్, గుణ గంటి మహేందర్, కొయ్యల చిరంజీవి, మోతె రాజమౌళి, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్, వంగ నరేష్ , ఎలబోయిన రాజేందర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**గన్నేరువరం, జనవరి 26 (పిసి డబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ,అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి



**టేకుమట్ల, జనవరి 26 (ఎసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సముద్రాల కోమల – తిరుపతి దంపతుల కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు మండల యూత్ నాయకులు పోన్నమనేని ప్రవీణ్ రావు మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్ రాచమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పాలనలో వేగంగా వరంగల్ నగర అభివృద్ధి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలనలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి
- ఒక్క ఏడాదిలోనే 750 కోట్ల నిధులు మంజూరు తెచ్చిన ఘనత కడియం శ్రీహరికి దక్కుతుంది
- నా ఎంపీ ఫండ్స్ నుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి కుటుంబానికి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఎంపీ, డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం జఫర్గడ్ మండలం అల్వార్ బండ తాండలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత గ్రామ సభలలోనే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నేరుగా అందిస్తుంది కాబట్టే గ్రామాల్లో పండుగ వాతావరణం తో పాటు ప్రజలు సంతోషంగా ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలు లేని సమాజాన్ని నిర్మించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. ఈరోజు రాష్ట్రంలో రెండు పండుగలు జరుపుకుంటున్నామని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని ప్రతిష్టాత్మకంగా ఉన్న ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కడియం శ్రీహరి పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎంపీ అన్నారు. ఒక్క ఏడాది పాలనలోనే 750 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత కడియం శ్రీహరికే దక్కుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడం జరుగుతుందని, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించడం జరుగుతుందని త్వరలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కూడా గురుకులాన్ని ప్రారంభించకపోతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో 16 ఏళ్ళ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజా ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం, ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించిందని, నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం కల్పించిందని, ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సహాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాల నుంచి రేషన్ కార్డుకునోచుకుని అనేక కుటుంబాలకు ఈరోజు మంజూరు చేస్తున్నట్లు, ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్రం ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ప్రజాసంక్షేమానికి నిరంతరం తపిస్తూ సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల పరంగా ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ లతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎంఈఓ, పిఎసిఎస్ చైర్మన్, మార్కెట్ వైస్ చైర్మన్ మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం



**పెద్దపల్లి, జనవరి 26 (పిసీడబ్ల్యూ న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. స్వరాజ్యం నుండి సురాజ్యం దాకా ఏడున్నర దశాబ్దాల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు సంభవించినా తడబడుకుంటూనైనా నిలబడ్డాం. కానీ, సార్వభౌమాధికారాన్ని మన పక్క దేశాల్లో లాగా తాకట్టు పెట్టి తలవంచలేము. ఆర్టికల్ 370 దారుణాలను ,ఎమర్జెన్సీ చీకట్లను ,సంతుష్టీకరణ రాజకీయాలను అనుభవించినా. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ప్రజా చైతన్యంతో ప్రజాస్వామ్యయుతంగా గెలుపొంది గణతంత్రాన్ని నిలబెట్టుకున్నాం. ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న నియంతృత్వ ధోరణి,సామ్రాజ్యవాదం,విస్తరణవాదం,మత చాందాసవాదాలతో చిన్నాభిన్నమైన దేశాలు తమ ఉనికిని కోల్పోతూ. నిర్వీర్యమవుతున్న నేటి కాలంలో మూడో ప్రపంచ దేశంగా కన్ను తెరిచిన నాటి నుండి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ గా అవతరించబోతున్న మన జనస్వామ్య "భారత్" విజయం వెనక ఉంది రాజ్యాంగ కర్తల దిశా నిర్దేశమే. జన భారతం నవ భారతంగా మారుతున్న ప్రస్తుత సమయంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ..హక్కుల సాధనకై ప్రజాస్వామిక పంథాలో ఉద్యమించే నాయకత్వానికి పెద్దపీట వేస్తూ. గణతంత్ర భారత్ ను ఘనమైన భారత్ గా మరల్చడంలో క్రియాశీల పౌరుడుగా/పౌరురాలుగా మన వంతు పాత్రను స్వాభిమానంతో పోషిద్దాం. స్వయం స్వావలంబన వైపు పయనిద్దాం. పంక్తిలో చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు లభించే సురాజ్యాన్ని స్థాపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయి తేజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ నాయకులు వినయ్ అరవింద్ ఆశిష్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- టేకుమట్ల మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్



**టేకుమట్ల, జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని టేకుమట్ల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సభలలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీ పై వస్తున్న వ్యతిరేకత చూసి కాంగ్రెస్ నేతలు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారాని ఆయన అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ దుష్ట పాలనకు పరిష్కారం బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు ఇప్పటి తెలంగాణలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ప్రభుత్వం ఎలా నడపలో చేత కాక ప్రతిపక్ష పార్టీల మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి ఎలాగైనా ఓట్లు సాధించి అధికారంలోకి రావాలని చూడడం తప్ప కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమీ లేదని మీ మోసాలను ప్రజలు పసిగడుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, వారి వ్యక్తిగత లాభాల కోసం, అక్రమ సంపాదన కోసం రెండు మూడు వర్గాలుగా ఏర్పడి ఒకరి మీద ఒకరు పై చేయి సాధించడం కోసం పావులు కదుపుతున్నారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలలో మీ నిజాయితీ నేర్పించుకోవాలిఎవరో రెచ్చగొడితే రెచ్చిపోయేంత అమాయకులు కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీ సంవత్సరకాలం హనీమూన్ పీరియడ్ అయిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉంది అంటే ప్రజల తరఫున ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై కేసులు, హైడ్రా పేరుతో కూల్చివేతలు, పేర్ల మార్పులతో వేల కోట్ల రూపాయలు వృధా చేయడం తప్ప లితెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజల పక్షాన పోరాడుతున్న బీ అర్ ఎస్ పార్టి పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు పై విమర్శల చేయడం సిగ్గు చేటు అన్నారు అధికారంలోకి వస్తే 500 గ్యాస్ అన్నారు, కాని ఇప్పుడు గ్యాస్ కు 900 తీసుకుంటున్నారు, 400 రూపాయలు సబ్సిడీల బ్యాంక్ ఖాతా లో పడడం లేదు , వానకాలం రైతు బంధు పడలే,ప్రతి గ్రామంలో సగం మందికి కూడ రెండు లక్షల రూపాయల రుణ మాఫీ కాలేకాంగ్రెస్ పార్టి అధికారంలోకి వస్తే 2000 పింఛన్ 4000 ఇస్త అన్నారు. బి అర్ ఎస్ పార్టి ప్రభుత్వంలో %ఖఎతీ% ఇచ్చే 2000 వేలు మాత్రమే ఇస్తున్నారు,అర్హులైన ప్రతి మహిళలకు నెలకు 2500 ఇస్త అన్నారు, ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన దొంగ కాంగ్రెస్ వచ్చే ఎన్నికలలో మహిళలు చేతిలో చావు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## అమలు చేసిన నాలుగు పథకాలను పేదలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**తొర్రూర్ ప్రతినిధి ,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాతొర్రూరు మండలంలోని ఖానపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, విత్తనాలు, సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రాధాన్యత నిరాశ్రయులకు నాణ్యమైన గృహాలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రూపొందించబడిందని, ఇది లక్షలాది మంది పేద ప్రజలకు కొత్త ఆశలు పుట్టించిన పథకమని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత రేషన్ కార్డులు పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమైన ఆహార భద్రత పథకమని, ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలు, బడుగు వర్గాల సంక్షేమానికి నిబద్ధతతో పని చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంచాయని, ప్రతి పేద వ్యక్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు వీలుగా ఈ పథకాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. ప్రజలు అందరితో కలిసి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పథక లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి గీతాలతో మరియు ప్రజల హర్షధ్వానాలతో ఘనంగా ముగిసింది..

## కలెక్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస అందుకున్న నాగమణి

- అంగన్వాడి ఉత్తమ ఆయాగా అజ్మీర నాగమణి
- కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న అజ్మీర నాగమణి

**దోర్నకల్,జనవరి 26( పి.సి. డబ్ల్యూ న్యూస్):** ఉత్తమ అంగన్వాడి ఆయాగా అజ్మీర నాగమణి. ఆదివారం 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దోర్నకల్ ఉయ్యాలవాడ సెక్టార్ పరిధిలోని దుబ్బతాండ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో ఆయాగ పని చేస్తున్న అజ్మీర నాగమణి విధి నిర్వహణలో వారి చేసే మంచి పనులను గుర్తించి మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బెస్ట్ ఆయాగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్, మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీర నాగమణి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో నా వంతు విద్యార్థుల కోసం మరింత కృషి చేస్తానని, సేవలు గుర్తించిన సిడిపిఓ లక్ష్మి, సూపర్వైజర్ శారద, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవం



- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి ప్రత్యేక పూజలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, జనవరి 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం లోని గన్నేరువరం మండల మైలారం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవానికి మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే సందర్శన,,,** డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు. జాతర మహోత్సవంలో భక్తుల సందడి, గ్రామస్తుల ఉత్సాహం చూసి ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారుపూజల అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వరాల పార్శ్వారం, అర్చకులు గౌరవ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు మరియు చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఇక్కడ నిర్వహించే మల్లికార్జునస్వామి జాతర మహోత్సవం మా నియోజకవర్గం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి నిదర్శనం. ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య ఐక్యత, సాంప్రదాయాలను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. జాతర సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధి సమస్యలపై ఆరా తీశారు. ప్రజల అభ్యర్థనలపై ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. జాతర మహోత్సవంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండగా, ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. మైలారం గ్రామం ఈ వేడుకలతో భక్తి పూర్ణ వాతావరణంలో మునిగిపోయింది. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కేడీసీసీ చైర్మన్ అల్వాల కోటి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి, బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, నాయకులు మేసంపల్లి తిరుపతి, డాక్టర్ నర్సయ్య, మెరుగు రాజు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన నిలబడేది విశాలాంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 26(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విశాలాంధ్ర పత్రిక క్యాలెండర్ ను పాలకుర్తి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.కార్మిక కర్షక అణగారిన వర్గాల పక్షాన నిలబడేదే విశాలాంధ్ర పత్రికని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు. విశాలాంధ్ర జిల్లా బ్యూరో బి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జర్నలిస్టులు తాటికొండ సదాశివరావు, విక్రమ్, సురేష్, సురేందర్, ఏకాంతం, మనోహరస్వామి, ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ నోచుకోని వెల్గటూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**వెల్గటూర్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్గటూర్ శాఖ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ బ్యాంకు అధికారులు చేయలేదు మరియు బ్యాంకు ఆదివారం సెలవు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు జెండా ఆవిష్కరించిన బ్యాంక్ అధికారులు ఏ ఒక్కరు జెండా ఆవిష్కరణ చేయకపోవడం, కనీసం షట్టర్ తాళాలు తీయకపోవడం, దేశం మొత్తం మూడు రోజుల నుండి జెండా పండుగ ఏర్పాట్లు చేసుకుంటున్నా కార్యాలయాలు వెల్గటూర్ ఎస్బిఐ శాఖ జండా గద్దె రంగులు వేయడం కూడా మర్చిపోయారు. పలువురు ఈ బ్యాంక్ భారత దేశ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదా లేదా అనే అనుమానాలు వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకు అధికారులు సిబ్బంది ఇలా చేయడం సమంజసమేనా దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## గుజిలితండా పాఠశాలకు నావంతు సహకారం అందిస్తా...

**భవిక జ్యూయలరి షాప్ నిర్వాహకులు ఆడాన్య సుమన్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామ శివారు గుజిలి తండాలో ఇటీవల ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాం చందర్ నాయక్ పునః ప్రారంభం చేసిన ప్రాధమిక పాఠశాలలో తన తండ్రి అడానియా భీమ్ సింగ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందచేసిన భవిక జ్యూయలరి షాప్ (కురవి) నిర్వాహకులు, బేగావత్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడాన్య సుమన్..ఈ సందర్భంగా సుమన్ గుజిలితండా పాఠశాల పునః ప్రారంభం కావడంతో గిరిజన విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని తెలిపారు.ఈ పాఠశాల పునః ప్రారంభం చేయడానికి విశేష కృషి చేసిన మలిశెట్టి వేణు ను అయన అభినందించారు.భవిష్యత్ లో గుజిలితండా ప్రాథమిక పాఠశాల కు ఎదైనా సహాయం కావాలంటే తప్పకుండా అర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, మంజీర, అంగన్వాడి టీచర్ జాటోతు సరిత, ఆయా ప్రమీల, సీరోలు మండలకాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైద ముత్తయ్య, కొత్తూరు గ్రామ బూత్ లెవల్ ఏజెంట్ వీరిశెట్టి వినోద్, రాయభారపు వినయ్, బాదావతు రవీందర్, జాటోతురాందాస్,తులిస్యా.జాటోతు శంకర్.రవి తండావాసులు పాల్గొన్నారు



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- హనుమకొండ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య
- జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్
- పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా







**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, పోలీస్ కమిషనర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తిలకించారు. జాతీయ స్థాయిలో విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసులకు పతకాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రావిణ్య, సీపీ అంబర్ కిషోర్ ఝా, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అందజేసి అభినందనలు తెలియజేశారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, పోలీస్ కమిషనర్ సందర్శించారు. హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, స్వాతంత్యసమరయోధులు, కవులు,కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు ప్రతీ పథకాన్ని అమలు చేస్తాం

- జిల్లా మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్



**సీరోల్, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ సూచనలపై 76వ గణతంత్ర దినోత్సవం సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం (కాంగ్రెస్ పార్టీ) నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది.అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల పంపిణీరైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలుకు శ్రీకారం చుట్టారు. 76 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్బంగా సీరోల్ మండలం బూరుగుచేట్టు తండా గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాలుగు పథకాలు అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డుల పంపిణీ, భూమి ఉన్నవారికి ఎకరానికి %=౦%.6000/- రూపాయల చొప్పున సంవత్సరానికి 12000/- రూపాయలు రైతు భరోసా, భూమి లేని నిరుపేదలకు జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తూ జీవనం గడుపుతున్న పేదలకు కూడా సంవత్సరానికి 12000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా అర్హులైన వారికీ అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ,గత పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ భూస్వామీ వ్యవస్థను పెంచి పోషించి వేల ఎకరాల భూములు ఉన్నవాళ్లకు రైతు బంధు అని చెప్పి వేయిలా కోట్లు దోసెషరన్నారు.. కానీ మొట్ట మొదటి సారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అని, రైతులకు ఇదివరకే 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, సన్నదన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ వేసిన కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ రబీ పంట పెట్టుబడి రబీ సీజన్ కోసం 6000/- రూపాయలు అందిస్తూ నేటి నుండి జనవరి 31 వరకు రైతుల ఖాతాల్లో జమ చేయడం చాలా సంతోషకరం అని అన్నారు.నిజమైన పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీరోలు మండలం అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడపల్లి కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మేన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, మండల్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షులు కాలం రవీందర్ రెడ్డి, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లష్మినారాయణ %ڇ% గండ్రాటి సత్యం, జాటోత్ లక్ష్మణ్ నాయక్, యానాల వెంకట్ రెడ్డీ, మాలిశెట్టి సత్యనారాయణ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సమితి నాయకులు వీరిశెట్టి ఉపేందర్, బూరుగుచేట్టు తండా గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో రెపరెపలాడిన గణతంత్ర పతాకావిష్కరణ చేసిన సివిల్ జడ్జ్



**తొర్రూరు ప్రతినిధి,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సివిల్ కోర్టులో జడ్జ్ మట్టా సరిత 76వ గణతంత్ర పతాకావిష్కరణ చేశారు. పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు లాయర్లు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## ఎన్టీఆర్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి రాంనాథ్ కేకన్



**మహబూబాద్ జిల్లా, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండా ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఆమోదంతోనే సంక్షేమ పథకాల అమలు

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల ఆమోదంతోనే అమలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలం ర్యాలీ, గడ్ పూర్ గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు లతో కలిసి లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో అనేక కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నూతనంగా అమలైన నాలుగు పథకాలను ఆదివారం నుండి అమలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి పథకాలు అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో హాజీపూర్ మండలం ర్యాలీ-గడ్ పూర్ గ్రామంలో పథకాల అమలులో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, గతంలో దరఖాస్తు చేసుకొని ఉండి, ప్రజాపాలనకార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైనవారికి ఖచ్చితంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డుల పంపిణీ చేసిన డిఎం

- టిజిఎస్ ఆర్టిసి తొర్రూర్ డిపోలో గణతంత్ర వేడుకలు
- డిపోలో ముఖ్య పాత్ర పోషించేది మెకానికులే



**తొర్రూరు ప్రతినిధి,జనవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపోలో గణతంత్ర దినోత్సవ వేడుకలను డిపో మేనేర్ పద్మావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ అవుట్ గోయింగ్ వెళ్ళిన బస్సులను వారి విధి నిర్వహణ ముగించుకొని తిరిగి ఇన్కమింగ్ వచ్చిన బస్సులు అన్నిటిని వెంట వెంటనే వాటిని పరిశీలించే మెకానికులు పని విషయంలో ఎలాంటి అజాగ్రత్త వహించకుండా బస్సులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి ఇస్తున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన ఉత్తమ మెకానికులకు అవార్డులను అంద చేశారు. మిగతా ఉద్యోగులు తమ విధులకు సకాలంలో హాజరై తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు డి ఎం పద్మావతి కోరారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ డ్రైవర్లకు, కండక్టర్లకు, శ్రామికులకు ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు పంపిణీ చేశారు. ఉత్తమ అవార్డులు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగులందరూ డిఎం పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాల పురపాలక సంఘం 4వ వార్డు ఓటరు మహాశయులకు ధన్యవాదాలు

**పరకాల, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2020/25 సంవత్సరాల పాలకవర్గానికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా ఆశీర్వదించి గెలిపించిన నాలుగో వార్డ్ ఓటర్ మహాశయులు అందరికీ 4వ వార్డ్ కౌన్సిలర్,(మాజీ వైస్ చైర్పర్సన్) పరకాల పురపాలక సంఘం దేవునూరి రమ్యకృష్ణ-మేఘనాథ్ ఒక ప్రకటనలో పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వాస్తవానికి ఈ పరిపాలన కాలంలో రెండు సంవత్సరాలు కరోనా వలన ఎలాంటి కార్యక్రమాలు లేకుండా పోయాయి. మిగిలిన మూడు సంవత్సరాల్లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఎంతగా ప్రయత్నించినప్పటికీ గత రాష్ట్ర ప్రభుత్వం నుండి కానీ,ఇప్పటి కొత్త రాష్ట్ర ప్రభుత్వం నుండి కానీ ఎలాంటి నిధులు అందకపోవడం వల్ల అనుకున్న స్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయామని, కాబట్టి పెద్ద మనసుతో అర్థం చేసుకొని మన్నిస్తారని ఆశిస్తున్నాము. ఎంతగా నిధుల కొరత ఉన్నప్పటికీ పురపాలక చైర్మన్ మరియు పాలకవర్గం, పురపాలక అధికారుల సహకారంతో రాజీపేట దళిత కాలనీలోని మోరే రమేష్, సారంగపాణి ఇంటి గల్లీలో సిసి రోడ్డు నిర్మాణం చేయడం కరెంటు పోల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పరకాల చరిత్రలోనే మొదటిసారిగా పరకాల సగర వీధిలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ గారి హాస్పిటల్ నుండి భూపాల్ పల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేసి, 30 ఫీట్లు రోడ్డు, డ్రైన్ నిర్మించడం జరిగింది,దానికి సగరవీది ప్రజలందరి స్వచ్ఛంద సహకారం మరువలేనిది. అదేవిధంగా తాడిశెట్టి రజనీకాంత్ ఇంటి నుండి లింగాల సత్యం ఇంటి వరకు ఆ వీధి ప్రజల స్వచ్ఛంద సహకారంతో రోడ్డు వెడల్పు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసినప్పటికీ...పూర్తిస్థాయిలో డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం నిధుల కొరత వలన చేయలేకపోవడం కొంత బాధగానే ఉంది. అంతేకాక తాటిశెట్టి రజనీకాంత్, లింగాల సత్యం ఇంటి గల్లీలో మరియు గడ్డం వాడలో రోడ్డు,డ్రైన్ నిర్మాణానికి నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల ఆ పనులు చేయలేకపో యాము. ఊర్వశి థియేటర్ ప్రగతి నగర్ కాలనీకి ప్రతి సం.రం వర్షాకాలంలో ఓల్డ్ సిఎంఎస్ గోడౌన్ క్రాస్ గుండా వచ్చే కాలువ వలన వరద ఇబ్బందులు, సంవత్సరం మొత్తం బురద ఇబ్బందులు తప్పడం లేదు.గత ఎమ్మెల్యే గారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన వారు కంటి తుడుపు మాటలు మాట్లాడడం మినహా ఏ రోజు స్పందించలేదు. కానీ కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే పరిస్థితిని వివరించడంతో అర్థం చేసుకొని ఓల్డ్ సి ఎం ఎస్ గోడౌన్ క్రాస్ నుండి ధర్మారెడ్డి సామిల్ వరకు పెద్ద డ్రైనేజీ నిర్మాణానికి టాప్ కో నిధులుకేటాయించడం హర్షనీయం.అట్టి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పదవీకాలం పూర్తయినప్ప టికీ... పదవిలో ఉన్నా,లేకున్నా ప్రభుత్వ పథకాల అమలులో వార్డు ప్రజల వెంటే ఉంటూ అర్హులకు న్యాయం జరిగేలా చూడడానికి ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాం. 2014బ19 ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపించి పట్టణానికి వైస్ చైర్మన్‌గా సేవలు అందం అందించే భాగ్యం కలిగించినందుకు, అదేవిధంగా 2020బ25 ఎన్నికల్లో మళ్ళీ తిరిగి గెలిపించినందుకు వార్డ్ ప్రజలందరికీ పేరు పేరునా మరొకసారి ధన్యవాదాలు తెలియ జేసుకుంటు న్నాము. మాపై మీ ప్రేమ మరియు ఆదర అభిమానాలు ఇలాగే కొనసా గాలని 4వ వార్డ్ కౌన్సిలర్,(మాజీ వైస్ చైర్పర్సన్) పురపాలక సంఘం పరకాల. దేవునూరి రమ్యకృష్ణ-మేఘనాథ్ కోరారు.

# అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

**● అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ● భారత దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక**






**హనుమకొండ, జనవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, ఒక్క రూపాయి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకే సమయంలో ఇన్ని సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా ఏ రాష్ట్రంలో కూడా అమలు కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై 7లక్షల కోట్ల అప్పు ఉన్నా అప్పులకు మిత్తిలు కడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో 6గ్యారంటీల హామీలలో ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500లకు గ్యాస్ సిలిండర్, సన్నాలకు రూ. 500బోనస్ 21వేల కోట్ల రుణ మాఫీ చేసుకున్నామని వివరించారు. ఈ 4 సంక్షేమ పథకాలను ప్రారంభించిన గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి అందనున్నాయని వెల్లడించారు. గ్రామంలో 541మంది రైతులకు రైతు భరోసా, 7మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 122మందికి కొత్త రేషన్ కార్డులు, 69మందికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. కేవలం పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే తన లక్ష్యమని వెల్లడించారు. వచ్చే వర్షాకాలంలోపు లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నీతి నిజాయితీగా పని చేసానని అంతే తప్ప ఎక్కడా అవినీతికి పాల్పడనని, పదవులు, పథకాలు అమ్ముకోనని స్పష్టం చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

**● గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 26జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లనే ప్రజలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. రాజ్యాంగం లేకుండా భారతదేశం నిరంకుశ పాలనలో చిక్కుకునేది. ఓటు హక్కు రూపంలో ప్రజాస్వామ్య విలువలను మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించడంతో పాటు, చట్టసభల్లో ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించింది" అని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం - మత సామరస్యానికి పునాదిభారత రాజ్యాంగం మత సామరస్యానికి పునాది వేస్తూ, భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా తీర్చిదిద్దిందని డాక్టర్ కవ్వంపల్లి అన్నారు. "రాజ్యాంగం స్పష్టం చేయకపోయి ఉంటే, దేశ ఐక్యత విచ్ఛిన్నమై మత విద్వేషాలు, ఘర్షణలు మరింత పెరిగేవి. దళితులు, మహిళలు, వెనుకబడిన తరగతుల ప్రజలు శాశ్వతంగా దారిద్ర్యంలో చిక్కుకునే పరిస్థితి ఏర్పడేది. కానీ, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ల రూపంలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించింది" అని వివరించారు. అస్పృశ్యతను నిషేధించిన ఆర్టికల్ 17 గురించి ప్రస్తావిస్తూ, "రాజ్యాంగం వల్లనే మనం సామాజిక సమానత్వాన్ని సుస్థిరం చేయగలిగాం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడమే కాకుండా, వారి వారసత్వాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గణతంత్ర వేడుకలకు హాజరై దేశ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతినబూనిన అందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, బందారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పోలు రమేశ్, రజనీ, చిందం కిష్టయ్య, బండి మల్లేశం, నేరెళ్ల జంపయ్య, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆషిక్ పాషా, దైవాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతి హై స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెక్కొండ,జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హైస్కూల్ చంద్రుగొండ లో 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం అత్యద్భుతంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ 76 వసంతాలు పూర్తి చేసుకున్న గణతంత్ర భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులలో విద్యా వ్యవస్థ, యువత, పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా ప్రజాపాలన ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల యొక్క భవితవ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని,విద్యార్థులను దేశానికి అన్నం పెట్టే రైతన్న వేషధారణలో, దేశాన్ని కాపాడే జవానులుగా కొంతమంది విద్యార్థులను అదేవిధంగా హిందూ, ముస్లిం భాయి, భాయి అనే విధంగా దేశంలో ఉండేటటువంటి నను మూలాన నుండి సంస్కృతులను, చాటి చెప్పే విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలో విద్యార్థిని విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహిం చడం జరిగింది. విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవాలు కూడా చేయడం జరిగింది.భారతదేశం అత్యంత ప్రాముఖ్యత కలిగిన సాంస్కృతుల సంప్రదాయాల నిలయం. అలాంటి ఆచరణ సంప్రదాయాలను సంస్కృతిని, భావి భారత పౌరులకు అందించేటటువంటి బాధ్యత కేవలం గురుతర బాధ్యత కేవలం ఉపాధ్యాయులదేనని తెలియజేయడం జరిగింది. విద్యార్థుల్లో ఉండేటువంటి సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి,విద్యార్థులు ఏదో ఒక ప్రతిభ ఉంటుందని వెలికి తీస్తే ప్రతి ఒక్కరు కూడా ప్రముఖమైన పాత్ర పోషించచడం జరుగుతుందని, అది కేవలం పాఠశాలల లోనే సాధ్యమవుతుందని, క్రాంతి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఏ,సదానందం, సిహెచ్, సూరయ్య,బి, రమేష్, సిహెచ్ రాజమౌళి,జి, సంపత్, పి, సుమన్,డి శ్రీనివాస్, ఫిజిక్స్ సతీష్, ఈ, మాధవి, రవళి, రమాదేవి, శిల్పా,పద్మా, కవిత, సౌజన్య మేడం లు పాల్గొన్నారు.





## గుండ్లపల్లిలో నాలుగు పథకాలు ప్రారంభం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 26(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన నాలుగు పథకములు (రైతు భరోసా 612 , కొత్త రేషన్ కార్డులు 59, ఇందిరమ్మ ఇండ్లు 164. మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16 ) పథకములు లాంచనముగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామానుజ చార్యులు,ఎంపీడీఓ శ్రీనివాస్, తాసిల్దార్ ఇప్ప నరేందర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,ఏపీఓ స్వాతి,ఆర్ఐ పంచాయితి కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన పలువురు అధికారులు**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై తాండ్ర నరేష్, తాసిల్దార్ కార్యాలయంలో ఇప్ప నరేందర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్, గన్నేరువరం గ్రామపంచాయతీ కార్యాలయంలో వెంకట్ రెడ్డి, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఐకెపి భవనం ముందు ఏపీఎం లావణ్య, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కె, రామయ్య మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయంలాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న సదుపాయాలన్నీ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల సిద్ధించబడ్డాయని తెలియజేశారు వారి ఆశయం మేరకు మనమందరం నడుచుకొని రాజ్యాంగాన్ని అమలు చేయడమే మనందరికీ ఘనమైన నివాళిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై దీపక్ కుమార్, ఏఎస్ఐ లు లక్ష్మీనారాయణ, రాధా కిషన్, డిప్యూటీ తాసిల్దార్ నరసింహాచారి, ప్రధానోపాధ్యాయురాలు సాయి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు

**- మారం రాము - పిఎసిఎస్ చైర్మన్ నెక్కొండ**

**నెక్కొండ,జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము కి, జన్మదినం సందర్భంగా సొసైటీ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ నాయకులు కొణిజేటి బిక్షపతి, బొడ్డుపల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మరియు నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ , పబ్బతి సుధాకర్( ప్రజా గొంతుక ) పాత్రికేయ మిత్రులు, పీ ఏ సి ఎస్ సొసైటీ సీ, ఈ,ఓ, మోడం సురేష్ , గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యా విచిత్ర వేష ధారణ..

**నెల్లికుదురు,జనవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు ప్రదర్శించిన నృత్య ,విచిత్ర వేష ధారణ అందరిని ఆకట్టుకు న్నాయి.ఆదివారం మండలంలోని రామన్న గూడెం ప్రాథమికొన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు భారత మాత,వందేమాతరం నృత్య ప్రదర్శన ప్రదర్శించి గ్రామస్తుల పాఠశాల ఉపాధ్యాయుచే ప్రశంశలు అందుకున్నారు.విచిత్ర వేష ధారణ ప్రదర్శించిన విద్యార్థినిలు చీకటి ఐశ్వర్య,అంజలి, ఈర్ష్య,నిత్యజ,అఖిలాండేశ్వరి,ప్రదర్శించిగా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మచ్చ సోమయ్య,బతుక బుచ్చిరామయ్య, రమేష్,సునీల్ గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.